# డబ్బు గురించి బైబిలు ఏమి చెబుతుంది

ఈ బైబిలు అధ్యయనాం, డబ్బు గురించి ఏమి బోధిస్తుందో పరిశీలించడానికి మీకు సహాయపడుతుంది. మీ స్వంతంగా లేదా ఒక చిన్న గుంపులో ఈ అధ్యయనం చేయవచ్చు. మీకూ, మీ జీవితానికి, పరిచర్యకు ఎలా వర్తిస్తుందో పరిశీలించడానికి సమయాన్ని వెచ్చించండి.

**క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి.** ప్రస్తావించబడిన లేఖనాల్లో మీరు సమాధానాలు కనుగొంటారు. మరింత అవగాహనకై ఈ లేఖనాల చుట్టూ ఉన్న వచనాలను చదవండి.

1. మన (ద్రవ్య) సమస్యలన్నింటికీ పరిష్కారం ఏమిటి? (మత్తయి 6:33; లూకా 12:33-34; 1 తిమోతి 6:17-19)

2. మనము దేవుణ్ణి వెదకడంకన్నా ఎక్కువ డబ్బును కోరినప్పుడు ఏమి జరుగుతుంది? (ప్రసంగి 5:10-11; 1 తిమోతి 6:10; మత్తయి 6:24; కొలొస్సయులు 3:5)

3. దశమ భాగము అంటే ఏమిటి? మనము మన దశమ భాగమును ఎవరికి ఇవ్వాలి? (ఆదికాండము 28:22; మలకి 3:8-12; మత్తయి 22:21)

4. మనము లంచాలు ఎందుకు చెల్లించకూడదు, పన్నులను ఎందుకు చెల్లించాలి? (నిర్గమకాండము 23:8; సామెతలు 15:27; మత్తయి 22:17-22; రోమీయులు 13:6-7)

5. ఋణం గూర్చి బైబిలు ఏమి చెబుతుంది? (రోమీయులు 13:8; సామెతలు 22:7)

6. పేదలకు సహాయం చేయుట గూర్చి బైబిలు ఏమి చెబుతుంది? (ద్వితీయోపదేశకాండము 15:10; సామెతలు 19:17; లూకా 6:34-36; లూకా 12:33-34; 2 కొరింథీయులకు 9:6-12; 1 యోహాను 3:17)

7. బైబిలు మనము పెట్టుబడులు ఎందులో పెట్టాలని చెప్తుంది? (లూకా 8:1-3; యాకోబు 5:1-4; 3 యోహాను 5-8)

8. సంఘ నాయకులు, సేవ పరిచర్యలు వారికి వచ్చే కానుకలనుండి ఎందుకు దశమభాగములను చెల్లించ వలెను? (సంఖ్యాకాండము 18:26-29; 1 తిమోతి 3:1-5)

కీర్తన 23:1 ని ధ్యానించండి. ప్రార్థించి దేవుడు తన వాక్యములో నీకు చూపించిన దానిని ప్రతిస్పందించండి.

***జవాబు: డబ్బు గురించి బైబిలు ఏమి చెబుతుంది***

1. మన (ద్రవ్య) సమస్యలన్నింటికీ పరిష్కారం ఏమిటి? (మత్తయి 6:33; లూకా 12:33-34; 1 తిమోతి 6:17-19)

మనము యేసుక్రీస్తును అన్నిటిలో మొదటిగా ఉంచినప్పుడు - నిజముగా యేసును మన జీవితానికి ప్రభువుగా చేసికున్నప్పుడు - ఆయన మనకు కావలసిన వాటన్నిటిని ఈ జీవితములో మరియు నిత్యత్వానికి అవసరమైన వన్నియు దయచేస్తాడు.

2. మనము  దేవుణ్ణి వెదకడంకన్నా ఎక్కువ డబ్బును కోరినప్పుడు ఏమి జరుగుతుంది? (ప్రసంగి 5:10-11; 1 తిమోతి 6:10; మత్తయి 6:24; కొలొస్సయులు 3:5)

మీరు డబ్బును వెదకుచు దానిని సంపాదించి ఉంటే, మీ డబ్బు మీకు దుక్కన్ని తెస్తుంది. దేవునికి పైగా ధనాన్ని పెచ్చించినట్లైతే అది విగ్రహారాధన అవుతుంది.

3. దశమ భాగము అంటే ఏమిటి? మనము మన  దశమ భాగమును ఎవరికి ఇవ్వాలి? (ఆదికాండము 28:22; మలకి 3:8-12; మత్తయి 22:21)

దశమభాగము (1/10, 10%) అనగా పదవ భాగము మీ మొత్తం ఉత్పాదన మరియు ఆదాయం అంతటిలో (పన్ను మరియు గృహ ఖర్చుల ముందు).  అబ్రాహాము మరియు అతని పిల్లలు (ఇశ్రాయేలీeయుల పితరువులు) అనగా యాకోబు వంటి వారు, వారి ఆదాయంలో పదియవ బాగాని మరియు ఆదాయాన్ని దేవునికి చెల్లించారు. దశమభాగము దేవునికి చెందింది కాబట్టి క్రైస్తవులు కూడా తమ దశమభాగము దేవునికి చెల్లించ వలెను.  మనము మన మొత్తం (స్థూల) ఆదాయంలో పదవ వంతును మనము వేళ్ళు స్థానిక సంఘానికి ఇవ్వడం ద్వారా దీనిని చేస్తాము, మీరు ఇతర వ్యాపార యజమాని లేక కొట్టు యజమాని అయినట్లయితే, మీ పన్ను చెల్లించిన తరువాత వచ్చిన లాభంలో దశమభాగాని తీయవలెను.  క్రైస్తవులు తమ పూర్తి దశమభాగాన్ని దేవుడు వారిని ఉంచిన సంఘానికి ఇయ్యవలెను. ఇతర పరిచర్యలకు మరియు మంచి పనులకు చెల్లించ కూడదు - మీరు వారికి సహాయ పాదాలనుకుంటే, వారికి ప్రత్యేకమైన కానుకలను ఇవ్వ వచ్చును, అనగా దశమభాగములనుండి కాదు.

4. మనము లంచాలు ఎందుకు చెల్లించకూడదు, పన్నులను ఎందుకు చెల్లించాలి? (నిర్గమకాండము 23:8; సామెతలు 15:27; మత్తయి 22:17-22; రోమీయులు 13:6-7)

మము దేవునికి మొదటగా ఆ తరువాత దేశము యొక్క చట్టానికి కూడా సమర్పించు కొనవలెను.  మనము నివసిస్తున్న ప్రపంచంలో లంచాలు సాధారణమే కావచ్చు కానీ అవి తప్పు, అవి అబద్ధం యొక్క ఒక రూపం మరియు అవి నిజాలను వాంఛిస్తాయి.  లంచాలు అంగీకరించకూడదనియు లేదా చెల్లించకూడదనియు బైబిలు చెప్తుంది. కానీ మన పన్నులను చెల్లించమని దేవుడు మనకు చెప్తాడు, కానీ మనము మన పన్నులు చెల్లించవలెనని దేవుడు చెబుతున్నాడు, తద్వారా ప్రభుత్వ కార్మికులకు జీతాలు చెల్లించబడుతాయనియు తద్వారా వారు మనకు బాగా సేవలు అందిస్తారనియు.

5. ఋణం గూర్చి బైబిలు ఏమి చెబుతుంది? (రోమీయులు 13:8; సామెతలు 22:7)

మనము అప్పు చేయునప్పుడు ఆధ్యాత్మిక బానిసత్వంలోకి వస్తాము.  ప్రజలు వారి దశమభాగాని చెల్లించనప్పుడు అప్పులోనికి వెళ్తారు మరియు వారు వస్తువులను కొనుగోలు చేయునప్పుడు వారికి అవసరము లేనివి కాక వారికి కావాల్సినవి కొట్టారు.  ఒక వ్యక్తి చాలా అప్పులో ఉన్నప్పుడు, వారి భవిష్యతు కొరకైనా విలువలను మరియు ఆశను కోల్పోయి ఇతరుల అవసరాలను గుర్తింపక - వ్యక్తి ఆందోళనలో చిక్కుకుంటాడు, రుణానికి మరియు అప్పు తీసికొన్నవారికి బానిసై పోతాడు.

6. పేదలకు సహాయం చేయుట గూర్చి బైబిలు ఏమి చెబుతుంది? (ద్వితీయోపదేశకాండము 15:10; సామెతలు 19:17; లూకా 6:34-36; లూకా 12:33-34; 2 కొరింథీయులకు 9:6-12; 1 యోహాను 3:17)

పేదలకు సహాయం చేయమని, అవసరతలో ఉన్నవారిపట్ల కనికరం చూపించడం, తిరిగి ఇస్తారని ఎదురుచూడకుండా ఇవ్వమని బైబిలు మనకు ఉపదేశిస్తుంది, నిత్య విలువను కలిగి ఉన్న కొన్ని విషయాలలో ఒకటి పేదలకు సహాయపడటం. పేదవాతో ఎలా వ్యవహరిస్తామో అనేది ఈ యుగాంతంలో విశ్వాసులను నిర్ధారించే ఒక విషయం. పేదలకు ఇచ్చిన యెడల దేవుడు మీకు తిరిగి ఇస్తాడు! అతను మీకు ఆర్థికంగా తిరిగి చెల్లించకపోవచ్చు. మీరు ధనవంతులు కాకపోవచ్చు‹. ఏదేమైనా, అతడు మీకు అన్ని రకాల ఆశీర్వాదాలు ఇచ్చి, మీ పిలుపును నెరవేర్చడానికి మరియు అతని రాజ్యాన్ని పురోగమించటానికి మీకు సహాయం చేస్తుంది. మీరు ఇతరులకు ధారాళంగా ఇవ్వడానికి మీకు కావలసినంత దానికన్నా ఎక్కువ మీకు ఇచ్చి ఇతరులకు నిత్యము ధారాళంగా ఇచ్చు వారినిగా ఉంచుతాడు. మీరు ఆయన్ని అనుమతించినట్లయితే, దేవుడు మిమ్మల్ని తన ఆశీర్వాదాల యొక్క నదిగా ఇతరులకు చేస్తాడు మరియు ఇది దేవునికి కృతజ్ఞతలు మరియు ప్రశంసలను తెస్తుంది.

7. బైబిలు మన పెట్టుబడుల గురించి ఏమని చెప్తుంది? (లూకా 8:1-3; యాకోబు 5:1-4; 3 యోహాను 5-8)

మనము పేదలకు మరియు అవసరతలో ఉన్న వారికీ సహాయం చేయాలి (పైన పేర్కొన్న ప్రశ్నలనుండి ఇప్పటికే చూశాము). శిష్యులనుగా చేసి, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ పేరిట బాప్తిస్మమివ్వటానికి, అన్ని దేశాలకు (ప్రతి వ్యక్తికి) సువార్తను తీసుక వెళ్ళమని యేసు మనకు ఆదేశించాడు. పరిచర్యలో, యేసు పట్ల ప్రజల విశ్వాసం, పెరుగుదల మరియు అభివృద్ధి కొరకు పెట్టుబడి శాశ్వతమైన శ్రేష్ఠత మీకూ, వారికీ ఉంటుంది. మీరే పోలేక పోతే, మీరు స్నేహం, ఆతిథ్యం, డబ్బు మరియు ప్రార్థన ద్వారా ఇతరులకు మద్దతు ఇవ్వగలరు.

8. సంఘ నాయకులు, క్రైస్తవ పరిచర్యలు తాము అర్పించే అర్పణల నుండి ఎందుకు దశమభాగము చెల్లించాలి? (సంఖ్యాకాండము 18:26-29; 1 తిమోతి 3:1-5)

సంఘ నాయకులు, క్రైస్తవ పరిచర్యలు వారి ఆదాయం నుండి దశమభాగము ఇవ్వాలి. వ్యాపారాల "పన్నుకు ముందు లాభం" వలే దశమభాగములు మరియు అర్పణలు పొందిన వాటినన్నిటి నుండి దశమభాగం ఇవ్వ వలసిన అవసరమున్నది సంఘమునకు ఒక ఉదాహరణగా ఉంటూ వారు డబ్బుల విషయంలో నిజాయితీగా మరియు యదార్థంగా ఉండాలి (వార్షిక సంఘ ఖాతాలను కూడా వారి సంఘ సభ్యుల పరిశీలన కోసం అందుబాటులో ఉంచవలెను).

**దశమభాగము ఇవ్వనందుకు సూచిస్తున్న పశ్చాత్తాప ప్రార్థన.**[1]

"ప్రియమైన పరలోకపు తండ్రి, భూమిమీద మరియు పరలోకంలో ఉన్నవంతయు నీదేనని ఒప్పుకుంటున్నాను. నాకు ఉన్నదంతయు నీ నుండి పొందినవే. నీవు నాకు అప్పగించిన దానికి నేను కృతజ్ఞాతుణ్ణి. ఈ దశమభాగం పవిత్రమైనదనియు నీకు చెందినదినదనియు నేను గ్రహించియున్నాను. నీ దశమభాగమును నీకు ఇవ్వనందుకు నేను బాధపడుచున్నాను. (మలాకీ 3:8-12). ఈ రోజు నేను నీకు చెందినండి నీకు ఇవ్వకుండా పెట్టుకున్నందుకు పశ్చాత్తాప పడుతు న్నాను. నన్ను క్షమించమని నిన్ను అడుగుతున్నాను. ఈ రోజు నుండి నేను నా మొత్తం ఆదాయంలో దశమభాగాన్ని నీకు చెల్లించడానికి కట్టుబడి ఉంటాను. నా గతంలో చెల్లించని దశమభాగములనుండి నీ కృపచేత నన్ను నేను విడుదల చేసుకుంటున్నాను. నీవు నాగూర్చి ఉద్దేశించిన సంగతులు క్షేమకరమైనవే కానీ హానికరమైనవి కావని నీ వాక్యం చెబుతుంది కాబట్టి వందనాలు తండ్రి. (యిర్మీయా 29:11) మరియు నా తరఫున మ్రింగివేయు వానిని నీవు గద్దిస్తావు. తండ్రి వందనాలు. దయచేసి ఇతరులకు మరియు మీ రాజ్య ఉద్దేశాల కోసం నన్ను ఆర్థిక ఆశీర్వాదముగా చేయుము. యేసు నామములో. ఆమెన్."

[1] క్లివ్ పిక్: ది రివిలేషన్ ఆఫ్ ఫైనాన్షియల్ రెన్యువల్, 1998, న్యూ వైన్ మినిస్ట్రీస్.